క్లుప్తంగా

మున్సిపల్ పాలకవర్గానికి సన్మానం



కొల్లాపూర్: మున్సిపల్ పాలక వర్గం పదవీ కాలం ముగియడంతో ఆదివారం సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మేకల రమ్యానాగరాజు, వైస్‌చైర్‌పర్సన్ మహిమూదాబేగంతో పాటు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు చెందిన కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులను కమిషనర్ శ్రీనివాసన్, ఉద్యోగులు సత్కరించారు.

ఎస్సీ వర్గీకరణ చేయాలి

నాగర్‌కర్నూల్‌రూరల్: సుప్రీంకోర్టు తీర్పు మేరకు ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని ఉపాధ్యాయుడు అబ్దుల్లా ఖాన్ డిమాండ్ చేశారు. ఆదివారం జిల్లా కేంద్రంలో సింగిల్‌విండో భవనంలో జరిగిన దండోర కవి గాయక సభకు సామాజిక ఉద్యమకారులు కవి కాశన్న సభాధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు పాల్గొని మాట్లాడారు. ఫిబ్రవరి 7వ తేదీన నిర్వహిస్తున్న వేల గొంతులు–లక్ష డప్పులకు మద్దతు ఇస్తునట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో సీనియర్ కవి దేవదానం, కరెంటు బాలస్వామి, వనపట్ల సుబ్బయ్య, వహీద్ ఖాన్, సదుర్ల తిరుపతయ్య, ముచ్చర్ల దినాకర్ పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు చేయూత

కల్వకుర్తి రూరల్: మండలంలోని తోటపల్లి గ్రామానికి చెందిన ముగ్గురు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఆదివారం ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ కుటుంబాలను పరామర్శించారు. ఒక్కో కుటుంబానికి రూ.5000 చొప్పున ఆర్థికసాయం అందజేశారు. సూర్యలత కాటన్ మిల్ ప్రెసిడెంట్ సూర్య ప్రకాష్ రావు, భావండ్ల మధు, గణేష్ తదితరులు ఉన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం



వెల్దండ: మండల కేంద్రానికి చెందిన ముగ్గురు యువకులు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. ఆదివారం బీఆర్ఎస్ నాయకులు బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. సింగిల్‌విండో చైర్మన్ భాస్కర్‌రావు సమకూర్చిన రూ.15వేల ఆర్థికసాయాన్ని ఒక్కొక్కరికి రూ.5వేల చొప్పున బాధిత కుటుంబాలకు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు నిరంజన్, చంద్రమోహన్‌రెడ్డి, జోగయ్య, లింగంముది రాజ్, దేవేందర్, ప్రసాద్, ఆనంద్, శేఖర్, సైదులు, శ్రీనివాస్, శ్రీను, వెంకటేష్, రవికుమార్, గోపాల్, అనిల్‌కుమార్ తదితరులు ఉన్నారు.

యువత రక్తదానానికి ముందుకు రావాలి



నాగర్‌కర్నూల్ క్రైం: యువత ఆపదలో ఉన్న మరొకరి ప్రాణాలు కాపాడడానికి స్వచ్ఛందంగా రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని జనరల్ ఆస్పత్రి ఆర్ఎంఓ డాక్టర్ రోహిత్ అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని నాగనూల్‌లో ఫ్రెండ్స్ సేవా సంఘం ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని రక్తదాన శిబిరం నిర్వహించారు. సంఘం అధ్యక్షుడు మహేష్, సభ్యులు రాజు, శంకర్, నాగార్జున, రాజేందర్ పాల్గొన్నారు.

విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ

తాడూరు: మండలంలోని చెర్ల ఇటిక్యాలలో ఆదివారం గ్రామానికి చెందిన దాత రాజేందర్ రెడ్డి పాఠశాల విద్యార్థులకు సైకిళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సొంత గ్రామానికి సహాయ, సహకారాలు అందించాలనే ఉద్దేశ్యంతో ప్రతి ఏటా విద్యార్థులకు సైకిళ్లను పంపిణీ చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా అంగన్‌వాడీ వర్కర్ నిర్మలకు రూ.5000 నగదు బహుమతితో ఇచ్చారు. పాటు సన్మానించడం జరిగిందన్నారు.





నాగర్‌కర్నూల్‌లో ..



కల్వకుర్తిలో పోలీసుల గౌరవ వందనం స్వీకరిస్తున్న తహసీల్దార్ ఇబ్రహీం



ఉప్పునుంతల తహసీల్దార్ కార్యాలయం వద్ద



చారకొండలో ..

రెపరెపలాడిన త్రివర్ణ పతాకం

సాక్షి, నెట్‌వర్క్: జిల్లా వ్యాప్తంగా ఆదివారం నిర్వహించిన 76వ గణతంత్ర వేడుకలు అంబరాన్నంటాయి. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు, కార్యాలయాలతో పాటు గ్రామ పంచాయతీ, కుల సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, వివిధ పార్టీల కార్యాలయాల వద్ద జాతీయ జెండా రెపరెపలాడింది. విద్యార్థులు స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణతో ఆకట్టుకున్నారు. వివిధ పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. యువకులు బైక్ ర్యాలీలు నిర్వహించారు. పంచాయతీ, తహసీల్దార్, ఎంపీడీఓ, పోలీస్‌స్టేషన్, వ్యవసాయ, కార్యాలయాల వద్ద ఆయా శాఖల అధికారులు జెండాను ఎగురవేశారు. నాగర్‌కర్నూల్ మండలం పెద్దముద్దునూరులో 100 అడుగుల జాతీయ జెండాతో ర్యాలీ తీశారు. నాగర్‌కర్నూల్, కొల్లాపూర్ బీజేపీ కార్యాలయాల్లో ఆ పార్టీ అధ్యక్షుడు ఎల్లేని సుధాకర్‌రావు, కొల్లాపూర్‌లో పట్టణంలోని జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ప్రాంగణంలో మెజిస్ట్రేట్ జ్యోత్స్నగుంటి, రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో ఆర్డీఓ భన్సీలాల్, దోమలపెంటలోని భూగర్భ జల విద్యుత్ ఉత్పత్తి కేంద్రంలో సీఈ రామసుబ్బారెడ్డి జెండాను ఎగురవేశారు. బిజినేపల్లి, తెలకపల్లి, తాడూరు, తిమ్మాజిపేట, పెద్దకొత్తపల్లి, ఉప్పునుంతల, వంగూరు, చారకొండ, వెల్దండ, బల్మూరు, లింగాల, ఊర్కొండలో త్రివర్ణ పతాకం రెపరెపలాడింది.



కొల్లాపూర్ జూనియర్ సివిల్ కోర్టులో గణతంత్ర దినోత్సవం పాల్గొన్న జడ్జి జ్యోత్స్నగుంటి, న్యాయవాదులు



వంగూరులో..



వెల్దండలో..



లింగాల ఉన్నత పాఠశాల ఎదుట జెండాను ఎగుర వేస్తున్న ఎంఈఓ బషీర్ అహ్మద్



కోడేరులో..



నాగర్‌కర్నూల్ మండలం పెద్దముద్దునూరులో ..



పెద్దకొత్తపల్లిలో..



బిజినేపల్లి మండలం నవోదయ విద్యాలయంలో..



ఊర్కొండలో..

ఆరుగ్యారంటీలు అమలు చేస్తాం

నాగర్‌కర్నూల్‌రూరల్/తాడూరు: ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఆరు గ్యారంటీల పథకాలు తప్పకుండా అమలు చేస్తామని నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్‌రెడ్డి అన్నారు. ఆదివారం నాగర్‌కర్నూల్ మండలంలోని పెద్దాపూర్‌లో ఇందిరమ్మ ఇళ్లు, రైతుభరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అర్హులకు అర్హత పత్రాలను అందజేశారు. నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆయన జెండాను ఎగురవేశారు. దివ్యాంగులకు వీల్‌చైర్లను పంపిణీ చేశారు. అదేవిధంగా తాడూరు మండలం గుట్టపలల్లిలో ఎంపిక పత్రాలను లబ్ధిదారులకు ఎమ్మెల్యే పంపిణీ చేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రమణారావు, తాడూరు ఎంపీడీఓ ఆంజనేయులు, తహసీల్దార్ కిరణ్మయి, మండల నోడల్ అధికారి రామార్జున్, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



తాడూరు మండలం గుట్టలపల్లిలో ఎంపిక పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

కల్వకుర్తి రూరల్: పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి అన్నారు. ఆదివారం కల్వకుర్తి మండలం రఘుపతిపేటలో రైతుభరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్‌కార్డుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని లబ్ధిదారులకు ఎంపిక పత్రాలు అందజేసి మాట్లాడారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో ఒక్కరికి కూడా రేషన్‌కార్డు ఇవ్వలేదని విమర్శించారు. గ్రామానికి 799 రైతులకు రైతుభరోసా, 77 మందికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, 184 నూతనంగా రేషన్‌కార్డులు మంజూరయ్యాయన్నారు. రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ మెంబర్ బాలాజీసింగ్, ఆర్డీఓ శీను నాయక్, ఎంపీడీఓ వెంకటరాములు, తహసీల్దార్ ఇబ్రహీం, హరీష్‌రెడ్డి, మార్కెట్ డైరెక్టర్లు పసుల రమాకాంత్ రెడ్డి, కొండల్ పంచాయతీ కార్యదర్శులు, ఏఈఓలు పాల్గొన్నారు.



లబ్ధిదారులకు మంజూరు పత్రాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

నూతన కమిటీ ఎన్నిక

వెల్దండ: మండల కేంద్రంలోని రిక్రియేషన్ క్లబ్ నూతన కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా నక్కరకంటి శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శిగా యెన్నం రమణారెడ్డి, ఉపాధ్యక్షుడిగా యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, కోశాధికారిగా భరతయ్య, క్రీడా కార్యదర్శిగా అమరేందర్‌యాదవ్, సంస్కృతి కార్యదర్శిగా శిశుపాల్‌రెడ్డిలు ఎన్నికయ్యారు. కమిటీని శాలువాలతో సన్మానించారు.

పరీక్ష ప్యాడ్లు పంపిణీ



చారకొండ: మండలంలోని జూపల్లి జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో అంబేడ్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు, పెన్సిళ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అధ్యక్షుడు నిరంజన్, సంఘం సభ్యులు ప్రశాంత్, పరశురాములు, అంజనేయులు ఉన్నారు.

అసత్య ప్రచారం సరికాదు



వెల్దండ: కల్వకుర్తి డివిజన్‌లో 1104సంఘం యూనియన్‌పై 327సంఘం యూనియన్ నాయకులు అసత్యం ప్రచారం చేయడం సరికాదని 1104 సంఘం యూనియన్ కల్వకుర్తి సబ్‌డివిజన్ కార్యదర్శి లక్ష్మణ్ పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అనవసరంగా సంఘంపై అసత్య ప్రచారం చేస్తూ చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. కార్యక్రమంలో 1104 సంఘం నాయకులు లస్కర్, యాదయ్య, శ్రీనివాసులు, రామకృష్ణ, సాంబశివుడు, నాగేష్, రవి, నరేష్, మల్లేష్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

మందకృష్ణ మాదిగకు పద్మశ్రీ అవార్డుపై హర్షం



తిమ్మాజిపేట/వెల్దండ: ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగకు పద్మశ్రీ పురస్కారం ప్రకటించడంతో ఆదివారం తిమ్మాజిపేట, వెల్దండలో దళితసంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. వెల్దండలో కేక్‌కట్ చేసి పంచిపెట్టారు. నాయకులు సామేల్, జంగయ్య, పుల్లయ్య, అంజయ్య, జనార్దన్, నిరంజన్, అశోక్, జగదీశ్వర్, నాగయ్య, శశికుమార్, శ్రీనివాస్, ప్రకాష్, లింగం, రవి, శ్రీనివాస్ బహదూర్, జోగు ప్రదీప్, తదితరులు ఉన్నారు.

పీర్ల చావిడికి మరమ్మతు చేపట్టండి



మన్ననూర్: స్థానికంగా పాత బజారు కాలనీలో శిథిలావస్థలో ఉన్న పీర్ల చావిడికి మరమ్మతు చేసి భక్తులకు అందుబాటులోకి తీసుకురావాలని కమిటీ సభ్యుడు పోలం అరవింద్ కోరారు. ఆదివారం మన్ననూర్ గ్రామంలోని పీర్ల చావిడిని గ్రామస్తులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. శిథిలావస్థలో ఉన్న పీర్ల చావిడీకి నిధుల కేటాయించి మరమ్మతు చేపట్టేవిధంగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే వంశీకృష్ణకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో అజయ్, శివ, రఫీ, లక్ష్మమ్మ, పార్వతమ్మ, పద్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

సీసీరోడ్డు పనులు ప్రారంభం

వెల్దండ: మండలంలోని కేస్లీతండా గ్రామ పంచాయతీ పరిధిలోని తుమ్మలకుంటతండా, తెల్లపల్లుతండాలో సీసీరోడ్డు పనులను ఆదివారం మాజీ సర్పంచ్ బుజ్జిలక్ష్మణ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో రూ.8.50లక్షల నిధులతో సీసీరోడ్డు పనులను చేపడుతున్నట్లు తెలిపారు. తుమ్మలకుంటతండాలో రూ.5లక్షల సీడీపీ నిధులు, తెల్లపల్లుతండాలో రూ.3.50 లక్షల జాతీయ ఉపాధి హామీ నిధులతో పనులు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ లక్ష్మణ్, బీఎంసీయూ చైర్మన్ శ్రీనునాయక్, నాయకులు శ్రీను, సీత్యనాయక్, శంకర్‌నాయక్, రాజు, పీఆర్ఏఈ మహేందర్, కార్యదర్శి విష్ణు ఉన్నారు.

అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు

ఉప్పునుంతల/వంగూరు/అచ్చంపేట రూరల్: అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. ఆదివారం స్థానిక మండల కాంప్లెక్స్ ఆవరణలో రూ. 5 లక్షలతో నిర్మించిన నమూనా ఇందిరమ్మ ఇంటిని కలెక్టర్ బదావత్ సంతోష్‌తో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీల ఇళ్ల నిర్మాణాల కోసం రూ. 6 లక్షలు ఇస్తామన్నారు. అదేవిధంగా పైలట్ ప్రాజెక్టు కింద ఎంపికైన మొల్గరలో 378 మంది రైతులకు రైతుభరోసా, 21 ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, 87 మందికి రేషన్‌కార్డులు, 42 మంది ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను ఎమ్మెల్యే అందజేశారు. వంగూరు మండలంలోని మిట్టసదగోడులో లబ్ధిదారులకు ఎంపిక పత్రాలను పంపిణీ చేశారు. అచ్చంపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఎమ్మెల్యే ఆవిష్కరించారు.

అర్హులు ఆందోళన చెందొద్దు: కలెక్టర్ బదావత్ సంతోష్

సంక్షేమ పథకాల మంజూరీ విషయంలో అర్హులైన వారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఇది నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. అర్హులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడానికి జిల్లా యంత్రాంగం ప్రణాళికాబద్ధంగా పనిచేస్తుందన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేందర్, ఆర్డీఓ మాధవి, స్పెషలాఫీసర్ చందునాయక్, తహసీల్దార్ ప్రమీల, ఎంపీడీఓ మోహన్‌లాల్, నాయకులు అనంతరెడ్డి, రఘుపతిరెడ్డి, నరేందర్ రెడ్డి, విజేందర్‌రెడ్డి, జగత్‌రెడ్డి పాల్గొన్నారు.



ఉప్పునుంతలలో నమూనా ఇంటిని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ, కలెక్టర్ బదావత్ సంతోష్

లబ్ధిదారులకు అర్హత పత్రాల అందజేత



బల్మూర్ మండలం జిన్‌కుంటలో ఎంపిక పత్రం అందజేస్తున్న డీఆర్‌డీఓ ఓబులేష్



మన్ననూరులో అర్హత ధ్రువపత్రాలను అందజేస్తున్న అధికారులు, నాయకులు

సాక్షి, నెట్‌వర్క్: ఇటీవల జిల్లావ్యాప్తంగా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, నూతన రేషన్‌కార్డుకు సంబంధించి ఎంపిక చేసిన వారికి ఆదివారం ఆయా మండలాల్లో మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. తెలకపల్లి మండలంలోని గొరెడ్డిపల్లి, తిమ్మాజిపేట మండలం ఇప్పలపల్లి, చారకొండ మండలం గోకారం, ఊర్కొండ మండలం నర్సంపల్లి, బల్మూరు మండలం జిన్‌కుంట, పెంట్లవెల్లి మండలంలోని ఎంగంపల్లి తాండా, వెల్దండ మండల పరిధిలోని చెర్కూర్, అమ్రాబాద్ మండలం తుర్కపల్లి, లింగాల అవుసలికుంటలను పైలెట్ గ్రామాలుగా ఎంపిక చేసిన ఆయా గ్రామాల్లో లబ్ధిదారులకు అర్హత పత్రాలను అందజేశారు. ఎంపీడీఓలు, తహసీల్దార్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ కౌన్సిలర్లకు సన్మానం

కల్వకుర్తి రూరల్: మున్సిపల్ కౌన్సిలర్ల పదవీకాలం ముగియడంతో ఆదివారం కల్వకుర్తిలో మున్సిపల్ చైర్మన్ ఎడమ సత్యం, వైస్ చైర్మన్ షాహెద్‌లతోపాటు మున్సిపల్ బీఆర్ఎస్ కౌన్సిలర్లను మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ సన్మానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు విజయ్ గౌడ్, సూర్యలత కాటన్ మిల్ అధ్యక్షుడు సూర్య ప్రకాష్ రావు, వైస్ ఎంపీపీ మాజీ కొండూరు గోవర్ధన్, పిఎసిఎస్ చైర్మన్ తలసాని జనార్దన్ రెడ్డి, మనోహర్ రెడ్డి, కిషోర్ రెడ్డి, బన్నె శ్రీధర్ ఉన్నారు



సన్మానిస్తున్న మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి

తాడూరు: ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు తరగదిలో చదువుకే పరిమితం కాకుండ అన్ని రంగాలలో రాణించాలని ఎంఈఓ శ్రీనివాసరెడ్డి అన్నారు. మండలంలోని ఇంద్రకల్ పాఠశాలలో ఆదివారం దాతల చొరవతో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అదజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొత్తపల్లి వెంకటయ్య, పాఠశాల ఉపాధ్యాయులు కవిత, లక్ష్మీకాంత్‌రెడ్డి, శేఖర్, ప్రసన్నరాణి, గ్రామస్తుడు రిటైర్డ్ ఆర్మీ బన్సిలాల్ పాల్గొన్నారు.